తెలుగుదేశం
రాష్ట్ర కార్యాలయం

యన్.టి.ఆర్.భవన్,
రోడ్ నెం.2, బంజారా హిల్స్,
హైదరాబాదు - 500 033.

తేది : 05.05.2010

పత్రికా ప్రకటన

# చేనేత కార్మికుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ : చంద్రబాబు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఆరేళ్ళలో 55 లక్షల మందికి పైగా ఆధారపడిన చేనేత పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో బుధవారం జరిగిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా, నారాయణపేట నియోజకవర్గం, కోటకొండ గ్రామానికి చెందిన చేనేత కార్మికులు ఆయనను కలిసి తమ కష్టాలు ఏకరువు పెట్టారు. భార్యాభర్తలు రోజుకు 10 గంటలు కష్టపడినా రూ.50 కూలీ లభించడం లేదని, వరద బాధిత కుటుంబాలకు పక్కా గృహాల నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలలో తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేనేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిగ్గదీసి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటింప చేయడం, గన్‌ఫౌండ్రి వద్ద ధర్నా చేయడం ప్రస్తావించి ఇంకా ప్యాకేజీ అమలుకు నోచుకోకపోవడాన్ని తప్పుపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత కారణంగా దాదాపు 700 మందికి పైగా చేనేత కార్మికులు ఆత్మహత్యలకు, ఆకలి చావులకు పాల్పడ్డారని ఆవేదన చెందారు. ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సరియైన మార్కెటింగ్ సదుపాయాలు లేక, వచ్చే మజూరీతో కుటుంబ అవసరాలు తీరక అనేకమంది అప్పులపాలై ఆర్థిక ఇబ్బందులలో మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారని తెలిపారు. పావలా వడ్డీ కింద కేవలం 1477 మందికి మాత్రమే రుణాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, చిలప నూళ్ళ ధరలు 50% పైగా పెరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో త్రిఫ్టుఫండ్ పథకాన్ని అమలు చేస్తామన్న హామీ ఇంతవరకు నెరవేరలేదంటూ, 1.4 లక్షల చేనేత కార్మిక కుటుంబాలకు ఉపాధి కల్పించే ఆప్కోను నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు 40 వేల వృత్తి కార్డులను పంపిణీ చేయడం, ఒక్కో కార్మికునికి రూ.15వేల చొప్పున 90శాతం మందికి ఏటా ఆర్థిక సాయం అందించిన విషయం గుర్తు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర

ఫోన్స్ : 040-30699999, ఫ్యాక్స్ : 040- 23542108

తెలుగుదేశం
రాష్ట్ర కార్యాలయం

యన్.టి.ఆర్.భవన్,
రోడ్ నెం.2, బంజారా హిల్స్,
హైదరాబాదు - 500 033.

ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్, నారాయణపేట ఎమ్మెల్యే ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కోటకొండ చేనేత కార్మికులు చంద్రబాబును దుశ్శాలువతో సత్కరించి అభినందించారు.

**చంద్రబాబు హయాంలో విద్య, వైద్య రంగంలో స్వర్గధామంగా రాష్ట్రం**

మహారాష్ట్ర వాశిం జిల్లా నుంచి వైద్య సహాయం నిమిత్తం హైదరాబాద్ వచ్చిన రోగులు ఎస్.కె.దేశ్‌ముఖ్, బి.యస్.దేశ్‌ముఖ్, ఎ.యస్.రావులు చంద్రబాబును కలిసి హైదరాబాద్‌లో వైద్య వసతుల కల్పనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. రోగులతోపాటు వచ్చిన డా॥ రాజేందర్ మాట్లాడుతూ తెలుగుదేశం తొమ్మిదేళ్ళ పాలనలో ఆంధ్రప్రదేశ్ విద్య, వైద్య రంగంలో స్వర్గధామంగా విరాజిల్లిందని ప్రశంసించారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ గల్ఫ్ దేశాల నుంచి రోగులు అత్యధికంగా సందర్శించే హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలన్న తన కల, ప్రస్తుత పాలకుల అసమర్థత కారణంగా నెరవేరలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫిజియోథెరపీ చదివిన నిరుద్యోగులు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఎంబీబీయస్ వైద్యుల వలెనే నాలుగున్నరేళ్ళ కోర్సు కష్టపడి చదివి ప్రస్తుతం అటెండర్ స్థాయి జీతంతో ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్నామని వాపోయారు. ప్రభుత్వ వైద్యశాలలలో ఫిజియోథెరపీ పోస్టుల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ఫిర్యాదు చేశారు. స్వీట్స్ అమ్మకం ద్వారా స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషిస్తున్న ప్రకాశం జిల్లా కారంచేడుకు చెందిన మహిళలను ఆయన ప్రశంసించారు. కృష్ణాజిల్లా నందిగామలో ఎన్టీఆర్ కిరాణాదుకాణం పెట్టుకుని స్వయం ఉపాధి పొందుతూ, గ్రామస్తులకు చౌకధరలకు నిత్యావసర వస్తువులు విక్రయిస్తున్న వడ్డెల్లి సాంబశివరావును అభినందించారు. కర్ణాటక రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు వెంకటేశప్ప మాట్లాడుతూ కార్యకర్తలను ఈ విధంగా పక్కన కూర్చోపెట్టుకుని యోగక్షేమాలు విచారించి ఆర్థికంగా ఆదుకుంటున్న ఏకైక నాయకుడు చంద్రబాబేనని ప్రశంసించారు. 14 జిల్లాలకు చెందిన కార్యకర్తలు, ప్రజలు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించారు.

ఎల్.వి.యస్.ఆర్.కె.ప్రసాద్

(ఎల్.వి.యస్.ఆర్.కె.ప్రసాద్)
మీడియా కమిటీ ఛైర్మన్

ఫోన్స్ : 040-30699999, ఫ్యాక్స్ : 040- 23542108